యేసుక్రీస్తు అందరికీ ప్రభువు

CHRISTAVANAADU TELUGU FORTNIGHTLY
CIRCULATED IN ANDHRA PRADESH

APTEL 09294/01/1/2006-\TC

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

విశాఖపట్నం సంపుటి : 1 సంచిక : 2 ఎడిటర్ : వై. కనకరాజు సెప్టెంబర్ 3-17 పేజీలు : 8 వెల : రూ. 5/-


## జరిగిన కార్యక్రమాలు


**బైబిల్ లీగ్ :**

**ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చి** వేదికగా, **జెఫన్యా పీటర్** ఆధ్వర్యంలో సుమారు 750 మంది పాస్టర్లతో ఉ॥9గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు సువార్త చేయునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, సువార్త చేయు విధానాలు బోధింపబడి, దేవుని సేవకులకు ఆశీర్వాదకరంగా ముగిసాయి.

— — — — — — —

**సువార్త స్వస్థత సభలు :**

**స్టువర్టుపురం సుధాకర్** ముఖ్య ప్రసంగీకులుగా జ్ఞానా పురంనందు ఆగస్టు 21,22, 23 తేదీలలో **వర్డ్ ఆఫ్ లైఫ్ చర్చ్ 8వ వార్షికోత్సవ సువార్త స్వస్థత సభలు** ఘనంగా జరిగాయి. పాస్టర్ జి.దాసు బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలకు వేలాదిమంది విశ్వాసులు హాజరై విజయవంతం చేశారు.



## లోకపాలకుడు

ప్రభువైన యేసుక్రీస్తును శకపురుషునిగా వర్ణించిన వ్యాసం మీ అభిమాన 'క్రైస్తవనాడు' మొదటి సంచికలో ప్రచురించబడింది. ఈ సంచికలో ఆయన గూర్చి 'లోకపాలకుడు'గా వర్ణిస్తూ వ్రాయబడిన వ్యాసం చదివి మీ అభిప్రాయాలు తెలియజేయండి.

2వ పేజీలో...

## జరగబోవు కార్యక్రమాలు

**రివైవల్ ఇండియా:**

పండుగలు మరియు దైవసేవకుల సదస్సు 2006 అక్టోబర్ 26,27,28,29 తేదీలలో **పాస్టర్ పి.యేసు పాదం** ఆధ్వర్యంలో జరుగును.

ఫోన్ : 0891- 2781540, 09848488995

— — — — — — —

**ప్రభురాకడ సువార్త మహోత్సవములు:**

ఆర్‌ఎల్‌ఎఫ్ వారి ఆధ్వర్యంలో 2006 అక్టోబర్ 6,7,8 తేదీల్లో **అనువాదకులు సువార్త రాజు** నేతృత్వంలో ప్రతిరోజూ సాయంత్రం 6 గం॥లకు విశాఖపట్నంలోని సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో జరుగును.

## బైబిల్ ప్రాముఖ్యత

- మానవ పుట్టుక ఎలా?
- భూమిపైగల అన్ని జంతువులకు ఆయా పేర్లు మొదట ఎవరు పెట్టి వుంటారు?
- భాషలు ఎలా వచ్చాయి? భూమి యందంతట మానవులు విస్తరించుటకు కారణం?
- దేశాలుగా భూమి ఎప్పుడు విభాగింపబడింది?
- ఇంద్రధనుస్సు, దాని ప్రస్తావన, ఏర్పడుటకు కారణం ఏమిటి?
- భూమిపై ఒకసారి జలప్రళయం వచ్చిందనే శాస్త్రవేత్తల మాటలకు ఆధారం బైబిలు నందు వున్నదా?
- వర్షాలు పడుటకు కారణం ఏమిటి?
- చెట్టు ముందా? విత్తనం ముందా?
- పక్షులు, జంతువులు ముందా? వాటి గ్రుడ్లు ముందా?
- మానవులు మరణించుటకు కారణం ఏమిటి?

సమాధానాలు 6వ పేజీలో...

"నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును"

పై వచనం బైబిలునందు వ్రాయబడిన దేవుని మాట

క్రీస్తుసువార్తకు ఉపయోగించుటకై ఉదారంగా ఇవ్వబడిన అనేక

## క్రైస్తవ ఆస్తులపై... క్రైస్తవుల కుమ్ములాట

క్రైస్తవులకిది తగునా...?

సీరియల్‌గా ప్రత్యేక కథనం

త్వరలో మీకోసం... మీ అభిమాన క్రైస్తవనాడులో (భారత రాజ్యాంగానికి లోబడి)

సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరం


# లోకపాలకుడు

భూమిపై ఇంతవరకు జన్మించిన వారిలో యేసుక్రీస్తుకు వున్న స్థానం మరెవ్వరికీ లేకపోవుట జగమెరిగిన సత్యం. మానవ జీవితాలలో కాలానికి వున్న ప్రాముఖ్యత మరిదేనికిని లేదు. గడచిన కాలాన్ని వెనక్కి తేలేము. రాబోయే కాలంలో ఏమవుతుందో మనకు తెలియదు. అలా భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడేనని మానవులెవరూ చెప్పజాలరని ఆస్తికులు (దేవుడున్నాడని నమ్మేవారు) తలంచు తప్పు కాదు. కాలాన్ని లోబర్చుకుని శాసించేవాడు దేవుడేనని బైబిలు చదివిన వారెవరైనా సులువుగా గ్రహించగలరు. దేవుని కుమారునిగా లోకంలో నమ్మబడి క్రైస్తవులచే కీర్తించబడుతున్న యేసుక్రీస్తు జీవించు సమయంలో ఆయనే పలికినట్లు బైబిల్‌నందు వ్రాయబడిన మాట...

***"కాలములను, సమయములను తండ్రి తన స్వాధీన మందుంచుకొని యున్నాడు. వాటిని తెలుసుకొనుట మీ పనికాదు"*** *(అ॥కా॥ 1:7)*

దేవుని స్వాధీనంలో వున్న కాలాలు, సమయాలు మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నించి భంగపడుట మనమనేక సార్లు చూస్తుంటాము. రేపేమి జరుగుతుందో మానవమాత్రులెవ్వరూ చెప్పజాలరు. అలా చెప్పిన వారి మాటలు నమ్మినవారు అమాయకులే. అలా ఎవరైనా చెప్పినను ఆ పూటకు ఆనందింపచేయుటకు వారు చెప్పుతున్నారని వారికి తెలుసు. వీరికిని తెలుసు.

కాలాన్ని లెక్కించుటకు ప్రపంచ ప్రజలందరి మనస్సులలోనూ శకపురుషునిగా యేసుక్రీస్తును ఎన్నుకొనునట్లు చేసిన దేవునికి స్తోత్రం. దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తును భూలోకానికి పంపి తన చిత్తం నెరవేర్చకున్నట్లు బైబిలు చదివిన క్రైస్తవులందరికిని తెలుసు. దేవుని చిత్తాన్ని సంపూర్ణంగా భూమిపై యేసుక్రీస్తు నెరవేర్చుటచే ఆయనకు మానవులందరిపై అధికారం ఇవ్వబడిందని బైబిలు చదివిన క్రైస్తవులు నమ్ముతారు. అందువలన క్రైస్తవులు బైబిల్ గ్రంథ ప్రాశస్త్యాన్ని తెలియని అనేకులకు బైబిలును గూర్చి, అందుగల యేసుక్రీస్తుని గూర్చిన సువార్త ప్రకటించుట తప్పుకాదు! అది ప్రభువైన యేసుక్రీస్తు తనను నమ్మిన వారికి ఇచ్చిన ఆజ్ఞగా బైబిల్‌నందు చెప్పబడింది. యేసుక్రీస్తును నమ్మమని చెపుతున్న మన మాటలను కొందరు అడ్డుకొనుటకు కారణం మనం కాదా? ఆలోచించండి. మనం బైబిల్‌ను క్రమంలో చదివి సక్రమంగా బోధిస్తే మనకు విరోధంగా అడ్డు చెప్పే వారెవరు? ఆయన ఘనమైన మాటలు గల బైబిల్ గొప్పతనం చాటాలి. ఎదుటి వారిని కించపరిచి సువార్త చేయుట క్రైస్తవులకు తగదు. నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించమన్న క్రీస్తును మనమే గౌరవించకపోతే క్రీస్తునెరుగని వారెట్లు గౌరవిస్తారు.



ప్రపంచంలో ఎవరు పుట్టినా, చనిపోయినా, ఏదైనా సాధించినా, మరేదైనా చేస్తామని ప్రకటించినా ఒక తేదీ వ్రాయాలి. ఏ రోజును గూర్చి ఐనా చెప్పాలంటే తేదీ చెప్పబడాలి సంవత్సరం వ్రాయాలి. దేశాల మధ్య ఒడంబడికలు జరుగుటకు తేదీ వాడాలి. ఏమి చేయాలన్నా 'క్రీస్తు శకం' పాటించాలి. లేకపోతే అంతా గలిబిలే. కాదనలేని నిజమిది. యేసుక్రీస్తు పుట్టకముందు (బి.సి) అని, అంతకుముందు సంవత్సరాలను లెక్కించాలి. ఆయన పుట్టిన తరువాత (ఎ.డి) అని ఆయన తరువాత సంవత్సరాలను లెక్కించాలి. వ్రాయాలి. ఆయన పుట్టి నేటికి 2006 సంవత్సరాలు అయినట్లు చరిత్ర సాక్ష్యం. మనం అనుదినం వ్రాస్తున్న క్రీ.శ. 2006 మన కళ్లెదుట సాక్ష్యం మిస్తుండగా క్రీస్తును ఎవరు కాదనగలరు. నాటి నుంచి నేటి వరకు ఆయన స్థాపించిన ప్రేమ సామ్రాజ్యం వర్ధిల్లుతూనే వుంది. దానికి అంతం లేదు. పెరిగేదే కాని తరిగేది కాదు ఆయన ప్రేమ సామ్రాజ్యం. ఆయన ప్రేమతో జయించారు. అదే ప్రేమను మనకును పంచారు. అనేకులకు పంచమనే బాధ్యతను క్రైస్తవులమైన మనపై పెట్టారు. అది సక్రమంగా నిర్వర్తిస్తే మన బ్రతుకు కాలం ధన్యమైనట్లే. ప్రియులారా ఆయన ఎల్లవేళలా మనకు తోడై మనలో వుండి నడిపిస్తారు. ఆయన ఈ లోకాన్ని ప్రత్యక్షంగా బైబిలు ద్వారా పరోక్షంగా సంవత్సరాల లెక్కల ద్వారా ప్రపంచాన్ని ప్రేమతో శాసిస్తున్నారు, పాలిస్తున్నారు. ఆయన రాజ్యం ఈ లోకమా? ఈ లోకాన్ని ఆయన కోరుకున్నారా? లేదు ప్రియులారా ఆయన ఈ రాజ్యభోగాలను కోరలేదు. మానవుల పాప ప్రాయశ్చిత్తం తన రక్తం చిందించుటకు వచ్చిన దేవుని కుమారుడని బైబిలు చదివిన ప్రతి క్రైస్తవుడు నమ్ముతారు. ఆయన రాజ్యాలు స్థాపించుటకు, యుద్ధాలు చేయుటకు మత బేధాలు పుట్టించుటకు రాలేదు. మతాలు మార్చుటకు రాలేదు. ఆయన తమ ప్రేమతో మానవ మనస్సులను జయించారు. జయిస్తూనే వుంటారు. ఆయన బ్రతుకుకాలంలోనే మత మార్పిడులను వ్యతిరేకించారు. అటువంటి ఆయన మతాలు మార్చరు. ఆయనను ప్రకటించే శిష్యులు కూడా మతాలు మారమని చెప్పరు. యేసుక్రీస్తు పలికిన మాటగా బైబిలు నందుగల వచనం చూద్దాం.

***"అయ్యో వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని సంచరింతురు. అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు"*** *(మత్తయి 23:15)*

ఇంత ఖండితంగా ఆయన ఆ రోజులలో బోధిస్తే ఆయన మతస్థాపకుడెట్లగును. ఆయనే కాదు ప్రపంచ ప్రసిద్ధి చెంది మానవులచే పూజింపబడుతున్న వారెవరూ మతాలు స్థాపించలేదు. స్థాపించుటకు వచ్చినట్లు వారు చెప్పినట్లున్న గ్రంథాలు లేవు. యేసుక్రీస్తు రాజ్యం ఎక్కడిదో ఆయన మాటలలోనే చూద్దాం....

***"యేసు- నా రాజ్యం ఈ లోక సంబంధమైనది కాదు, నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదనెను"*** *(యోహాను 18:36)*

ఇంతగా క్రైస్తవులమైన మేము యేసుక్రీస్తును ప్రకటించుటకు కారణం ఆయన మానవులపై కనబరిచిన ప్రేమే. ప్రేమతో ప్రపంచాన్ని జయించినట్లు మనకు 'యేసుక్రీస్తు' ప్రత్యక్ష ఉదాహరణ. ఆయన ఎటువంటి యుద్ధం చేయలేదు. అలా యుద్ధాలు చేయకుండా ప్రపంచాధిక్యత అసాధ్యం అనుకునే వారుంటారని భవిష్యత్తు ఎరిగిన దేవుడు మన దేశానికి ఇచ్చిన మహత్తర బహుమానమే 'మహాత్మాగాంధీ' జీవితం. అటువంటి సందేహాన్ని వెలిబుచ్చే వారికి గాంధీ జీవితమే ఒక జవాబు. గాంధీజీ కూడా ఎటువంటి రక్తపాతాలు సృష్టించే యుద్ధాలు చేయకుండానే మన దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చినవారిలో ప్రథములయ్యారు. అందుకే ఆయనను మనదేశం 'జాతిపిత'గా గుర్తించి గౌరవిస్తుంది.

యేసుక్రీస్తును ప్రకటించువారిలో మీరుంటే మాకు మీ అభిప్రాయాలు వ్రాసి పంపండి. ప్రభువైన యేసుక్రీస్తును గూర్చి మరెన్నో వివరణలు రాబోయే మీ అభిమాన 'క్రైస్తవనాడు' సంచికలలో రావాలని....

పత్రిక కొరకు ప్రార్థించండి! సహకరించండి!!

## 'క్రైస్తవనాడు' ద్వారా ఆధ్యాత్మిక లేక సామాజికంగా మీరేమైనా చెప్పాలన్నా మరియు సువార్త సభల ప్రకటనలకై ప్రాంతాల వారీగా సంప్రదించవలసినవారు

**వై.కె.రాజు**, 9849134647, 0891-6575527(రె)

**పాస్టర్ జె.స్టీవెన్**, 9848709352, ఆరిలోవ, విశాఖ

**పాస్టర్ బి.ఎలీషా**, 0891-2737214, మధురవాడ

**డి. ఐజక్**, ఆరిలోవ కాలనీ, విశాఖ

**పాస్టర్ వి. ప్రసాద్‌పాల్**, అగనంపూడి, విశాఖ

**జె.సుందరబాబు**, 0891-6943095 పాతగాజువాక

**కె.నిత్యానందం**, పాలఖండ్యాం, శ్రీకాకుళం

**పి. గమలీయేలు**, చంద్రయ్యపేట, శ్రీకాకుళం

**పాస్టర్ వరప్రసాద్**, 9849939375, విజయనగరం

**ఎం.మోహన్‌పాల్**, 9949704202, పార్వతీపురం

**కె.సామ్యూల్‌రాజు**, 9393261632, తూ.గో.జిల్లా

**ఆర్.చందరరావు, ఈశ్వరమ్మ** పొందూరు, శ్రీకాకుళం

**డానియేలు**, అరకు; **సామ్యేలు**, దముకు, ఈతమానువలస

**గమనిక: మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

ఎడిటోరియల్

సంపుటి:1 సంచిక:2 సెప్టెంబర్ 3, 2006



**సంఘపెద్దలకు,కాపరులకు, విశ్వాసులు,క్రైస్తవనాడు పాఠకులకు కృతజ్ఞతాభివందనములు.**

నేనెవరో ముఖపరిచయం లేకపోయిననూ మీరంతా నాపై చూపిన అపారమైన ప్రేమను నేనెలా మర్చిపోగలను.అందుకే కృతజ్ఞతలు చెప్పాలనే నా బాధ్యతను గుర్తుచేసుకుంటూ మీరందరూ ప్రభువు ఆశీర్వాదాలకు మరింతో పాత్రులవ్వాలని యేసుక్రీస్తు నామమున తండ్రిని వేడుకుంటున్నాను.ఇంకనూ అనేక సంఘపెద్దలను,కాపరులను కలవాల్సిఉంది.వారందరినీ నా వీలునుబట్టి, ముఖాముఖిగా కలుసుకుంటాను. ఇంతవరకూ కలవలేని పెద్దలు ఈ విషయంలో నన్ను అర్ధం చేసుకుంటారని ఆశిస్తున్నాను. అందరినీ పేరుపేరునా వ్యక్తిగతంగా కలిసే అవకాశం కలగాలని ప్రభువును ఎల్లప్పుడును వేడుకుంటున్నాను. పత్రిక నడుపుటకు నాకు ధైర్యం కలిగించిన యేసుక్రీస్తుకు సదా కృతజ్ఞుడను.మీరు కూడా ఇచ్చిన ప్రోత్సాహం చూస్తుంటే నా మనస్సు ఉప్పొంగిపోతూంది.కళ్ళు చెమర్చుతున్నాయి.ఇంతగా మీ అందరి ఆదరణ పొందు భాగ్యం కలిగించిన మన పరమతండ్రైన దేవునికి యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతాస్తుతులు చెల్లించుకుంటున్నాను.

ఈ క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక వార్తా పక్షపత్రిక ప్రభువు నామాన్ని మహిమ పరచేదిగా నడుపుటకు మీ వంతు సహకారం మీరందిస్తారని నమ్ముతున్నాను. ఆధ్యాత్మికతను పెంచే రచనలు పంపి,సలహాలు ఇవ్వగలరని ఆశిస్తున్నాను. క్రైస్తవనాడు ద్వారా యేసుక్రీస్తు సువార్తను,బైబిలు ప్రాముఖ్యతను,సహోదరప్రేమను లోకానికి తెలియచేయువారిలో మీరంతా భాగస్తులుగా సహకారులై నన్ను నడిపిస్తారనే నమ్మకం మొదటి పత్రిక విడుదలవ్వగానే నాకు కలిగింది.హిందూదేశముగా బైబిలునందు గుర్తించబడిన దేశం మనది.ప్రపంచంలో ఎన్నో దేశాలకు లేని ఆధిక్యతను ప్రభువు మనదేశానికిచ్చి, తన పరిశుద్ధ గ్రంధంలో వ్రాయించారు. భారతదేశ క్రైస్తవులు ఎంతో సంతోషించదగ్గ విషయమిది. మనదేశం సకల మతాలకు నిలయం.అందరూ తమతమ మత ప్రచారాలు చేసుకునే హక్కు మన రాజ్యాంగం ఇచ్చింది.ఆ రాజ్యాంగానికిని మన దేశ సార్వభౌమత్వానికి లోబడి మన ప్రభువైన యేసుక్రీస్తు సువార్తను ప్రకటించుటలో మీక్రైస్తవనాడును ముందుంచుటకు నా ప్రయత్నం నేను చేస్తాను. మీరంతా నాకు సహకరించాలని మరొకమారు వేడుకుంటున్నాను.ప్రజాస్వామ్య వ్యవస్థలో పేరెన్నికగన్న గొప్పదేశం మనది. అటువంటి దేశపౌరులమైన మనము తోటి పౌరులకు సహాయ సహకారాలు అందించి దేశ ఔనత్యాన్ని కాపాడేవారముగా ఉందాము.మన మందరము దేవుని పిల్లలమే.మనమే కాదులోకములో ఉన్నవారందరూ దేవుని పిల్లలేయని క్రీస్తుప్రేమను కనపర్చుతూ ప్రకటించాలనే ఆశ ప్రతి క్రైస్తవునిలో ఉండాలి. మీ క్రైస్తవనాడు ముఖ్యోద్ధేశము ఇదే. మీరంతా ఏక మనస్కులై పత్రికను దీవించాలని నా ఆకాంక్ష...

సవరణ : మునుపటి సంచికలో 4వ పేజీలో హెర్మోను ప్రార్థన మందిర ప్రతిష్టకు బదులు 'హెర్మోను' అని అచ్చయింది. పాఠకులు గమనించగలరు.

# దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం

**'క్రైస్తవనాడు' ద్వారా అనేకులకు మేలు కలుగునట్లును, బైబిలులో ఎప్పుడో వ్రాయబడిన దేవుని మాటలే నేటి మానవ విజ్ఞానమని నిరూపించే చిన్ని ప్రయత్నమే 'దేవుని జ్ఞానం- మానవ విజ్ఞానం'.**

**మీరు కూడా మీకు తెలిసిన బైబిలు సంగతులు మానవ విజ్ఞానంలో సరిపోల్చుతూ వ్రాసిపంపితే తరువాయి సంచికలలో ప్రకటించగలం. మరెందుకు ఆలస్యం. త్వరపడండి, బైబిలు గొప్పతనం లోకానికి చాటుటకు మీ 'క్రైస్తవనాడు'ను వేదికగా ఉపయోగించుకోండి.**

యోబు గ్రంధం నుండి ఇప్పటికి సుమారు 3800 సం॥ క్రితం వ్రాయబడిన కొంతవివరణ ముందు పత్రికలో చదివారు. ఇప్పుడు మరికొంత ధ్యానిద్దాం.

భూమిని దాని స్థలములో నుండి కదలించువాడు ఆయనే- (యోబు 9:6)

మానవులు చాలాకాలం క్రితం వరకు ఈ భూమి కదలదని సూర్యుడే భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తాడని నమ్మేవారు. నేటి విజ్ఞాన వేత్తలు భూమి కదులుతుందని ఆనాడు బైబిలు నందు వ్రాయబడిన మాట నిజమని అందరూ తెలుసుకునేటట్లు నిరూపించుట మనకు తెలుసు.

శూన్యమండలముపైని భూమిని వ్రేలాడచేసెను (26:7)

భూమి బల్లపరుపుగా ఉందని భూమి క్రింద ఏముందో తెలియని, భూమి ఎక్కడుందో తెలియని రోజులలోనే భూమి శూన్యంలో వ్రేలాడుతుందని వ్రాయబడిన బైబిలునందు వచనం మానవులకు ఆశ్చర్యం కలిగించేది అనుట తప్పుకాదు అది నిజమని నేటి దినాలలో మనందరకు తెలిసిన సంగతే.

పర్వతములను వాటి కుదుళ్ళ సహితముగా బోర్లద్రోయుదురు. 28:9

ఈ విషయం నేటి మన జీవితాలలో చూస్తున్నాం. రకరకాల యంత్రాలు కనిపెట్టి మనుష్యులు పర్వతాలకు పర్వతాలనే తీసివేస్తున్నారు. రోడ్లను నిర్మిస్తున్నారు. క్వారీ కొరకు త్రవ్వేస్తున్నారు.

బండలలో వారు బాటలు కొట్టుదురు (28:10)

ఎన్నో పర్వతాలమీద గల ఇళ్ళకు, ఆలయాలకు, ప్రసిద్ధ స్థలాలకు మనుష్యులు బండలమధ్య రోడ్లను నిర్మించుట మనకు ఇప్పటికాలంలో తెలియని సంగతికాదు.

గాలికి ఇంతబరువు ఉండవలెనని ఆయన నియమించినప్పుడు. (28:25)

నేటి ఆధునిక శాస్త్రవేత్తలు గాలికి కూడా బరువుందని నిరూపించు వరకు పైమాట లోకాన్ని ఎంతో గలిబిలి చేసి ఉండవచ్చు. గాలికి బరువుంటుందని సామాన్యులు ఊహించలేరు.

భూమి లోపల అగ్నిమయమైనట్లుండును. 28:5

భూమి లోపల అగ్ని (అత్యధిక ఉష్ణోగ్రత)ఉందని,అది ఇనుప శిలలను కూడా కరిగించేంత గొప్పదని, అగ్ని ద్రావకం వలే మరుగుతుందని శాస్త్రవేత్తలు నేటి దినాలలో చెప్పిన విషయం జగద్విదితం.

ఆనాటి మానవులకు అందని సంగతులు మీరు చదివారు. అవి ఈనాడు మానవులు విజ్ఞానంతో నిజమని నిరూపించారు. ఎటువంటి యంత్రాలు,సాంకేతిక పరిజ్ఞానం లేని రోజులలో వ్రాయబడిన పైమాటలు మానవులవని అనుట పొరపాటు. అవి దేవుని మాటలని,ఆయనకు తెలిసిన విషయాలు తన ప్రవక్తలద్వారా వ్రాయించాడని బైబిలు చదివి నమ్మిన క్రైస్తవులు తలంచుట తప్పుకాదు సుమా! మానవ జ్ఞానానికి ఆనాడు అందని అతీతమైన సంగతులు దేవుడు తప్ప మరి ఎవరు చెప్పగలరు.

**ప్రియులారా భవిష్యత్తులో మానవులు ఎలా ఉంటారు, ఏమి చేస్తారు అని మానవ మాత్రులెవ్వరూ చెప్పలేరు. ఇది కాదనలేని నిజం. భవిష్యత్తు చెప్పగలవాడు దేవుడే అని ఆస్తికులు (దేవుని నమ్మినవారు) నమ్ముట తప్పుకాదు సుమా. పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ద్వారా భవిష్యత్తు చెప్పిన దేవుడు మానవులచే ఎల్లవేళలా పూజార్హుడు. పరిశుద్ధ గ్రంథములో ఇటువంటి అనేక దేవుని మాటలు కలవు. మీ క్రైస్తవనాడు వాటిని ధారావాహికంగా ప్రచురిస్తుంది. మీకు తెలిసినవి మీరు కూడా పంపి సహకరించండి. అనేకులకు మేలుకరంగా బైబిలు యొక్క ఔన్నత్యాన్ని లోకానికి తెలియజేయు వారిలో మీరు ఒకరవ్వండి.**

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

సంప్రదించండి (ఉ॥10గం॥ల నుండి సా॥ 7 గం॥ల వరకు)

హెడ్ ఆఫీస్ : 17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం వెనుక, హనుమంతువాక జంక్షన్, విశాఖపట్నం - 530 040, ఫోన్ : 0891 - 6575527, సెల్ : 98491 - 34647

బ్రాంచి ఆఫీస్ : సెల్లార్, రామలఖన్ కాంప్లెక్స్, సత్యం కంప్యూటర్స్ ఎదురుగా, నక్కవానిపాలెం, విశాఖపట్నం - 530 013, ఫోన్ : 0891-6532545, సెల్ : 9393121588


# ప్రసిద్ధ స్థలాలనే చోట క్రీస్తు సువార్తను ప్రకటించవచ్చా?



ఈ మధ్యకాలంలో ప్రసిద్ధ స్థలాలనే అనేక చోట్ల క్రైస్తవ ప్రచారం జరుగుతుందనే ప్రచారం,అలజడి ఎక్కువగా వినబడుతుంది.ఒకరకంగా అది నిజమే కావచ్చు. హైందవ సోదరుల దేవాలయాలు, మరే ఇతరుల ప్రసిద్ధ స్థలాలలో క్రైస్తవ ప్రచారం జరుగుతుందని అనుకొనుట తరచుగా పేపర్లలో టివి లలో చూస్తుంటాము. దీని విషయమై మనము ఆలోచిస్తే ఎంతవరకూ అలా చేయుట సమంజసమో తెలుసుకుందాం. ఇటువంటి వాటి విషయమై బైబిలునందు మనకోసం దేవుడు ఏమైనా వ్రాయించాడా అని తెలుసుకుందాం. ముందుగా మనహిందూదేశము (భారత దేశము)నకుఒక సార్వభౌమత్వంఉందనిఅందరూ గ్రహించాలి.అటువంటి సార్వభౌమత్వము గల దేశం రాజ్యాంగాన్ని వ్రాయించి ప్రజలను దానికి లోబడి ఉండాలని నిర్ధేశించిం ది. అందరూ భారత రాజ్యాంగానికి లోబడి బ్రతకవలసిందే కాని విబేధించి జీవించుట దేశద్రోహం. అటువంటివారుదేశానికి అంటే దానిలోగల పౌరులందరికిని వ్యతిరేకులే. ఇందులో ఎటువంటి సందేహమక్కరలేదు.మన రాజ్యాంగం మత స్వేచ్ఛ నిచ్చింది.ఎవరైనను తమతమ మతాలను ప్రచారము చేసుకునే హక్కు ఇచ్చింది.ఈ దేశంలో అందరూ ప్రచారము చేసుకుంటూ సుఖంగానే జీవిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఎక్కడా మతయుద్ధాలు జరిగిన దాఖలాలు లేవు.అరకొర సంగతులు జరిగిననూ అది యుద్ధాలకు దారితీసేటంతటి గొప్పవి కాలేదు కాబట్టి అది ఈ దేశముపై దేవుడు చూపిన కృప మాత్రమే! మత ప్రచారానికి సంబంధించిన అలజడికి కారణం అచ్చట క్రీస్తుసువార్త బోధించబడిందని,అలా ఎవరైన బోధిస్తే వారికి బైబిలునందు గల మాటలు అర్ధం కాలేదని బైబిలు చదివిన విజ్ఞులు సులువుగా గ్రహించగలరు.అలా బోధిస్తే అది బైబిలుకు వ్యతిరేకం కూడా. మన రాజ్యాంగమును బట్టి అందరూ తమ తమ పరిధులలో ప్రచారం చేసుకోవచ్చు. ఎవరూ తమ పరిధులను అతిక్రమించరాదు. రాజ్యాంగం కొన్ని స్థలాలను ప్రత్యేకించి ఆ స్థలాలలో ఇతరులు ప్రచారం చేయరాదని నిర్ధేశించింది.ఆ చట్టాన్ని ఆయా అధికారులు కాపాడుతుంటారు.దీన్ని పౌరులలో అందరూ గౌరవించవలసిందే ఏ పక్షపాతానికి తావులేదు.మరి దేవుడు క్రైస్తవులమైన మనకొరకు బైబిలునందు ఏమి వ్రాయించాడో పరిశీలించితే, గ్రహిస్తే ఆశ్చర్యమే కలగాలి.ప్రజలందరికిని అమోదయోగ్యంగా,ప్రశాంత జీవితాలు జీవించుటకు కారణమగు దేవుడు వ్రాయించిన శాసనం చూద్దాం.

"ప్రతివాడును పై అధికారులకు లోబడియుండవలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదిరించువారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డ కార్యములకే గానీ మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయపడకుండ కోరితివా, మేలు చేయుము, అప్పుడు వారిచేత మెప్పు పొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహ భయమును బట్టి మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట అవశ్యకము. ఏలయనగా వారు దేవుని సేవకులైయుండి యెల్లప్పుడు ఈ సేవయందే పని కలిగియుందురు. ఇందుకే గదా మీరు పన్ను కూడా చెల్లించుచున్నారు; కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికిసుంకమో వానికి సుంకమును చెల్లించుడి. ఎవని యెడల భయముండవలెనో వాని యెడల భయమును, ఎవని యెడల సన్మానముండవలెనో వాని యెడల సన్మానమును కలిగియుండి, అందరికిని వారి వారి రుణములు తీర్చుడి. (రోమా 13:1-7)

పై వాక్యాన్ని మీరు చదవారు.ప్రభుత్వాలు దేవుని ఇష్టప్రకారమే ఏర్పడు తున్నాయని, అధికారులు దేవుని వలననే నియమింపబడుతున్నారని,వారిని ఎదిరిస్తే దేవునినే ఎదిరించిన వారవుతారని స్పష్టంగా తెలుస్తుంది.ఆలోచించండి మన ప్రభుత్వము చేసిన చట్టాన్ని ఉల్లంఘించవచ్చునా?అధికారులను ఎదిరించవచ్చునా?అలాచేస్తే దేవునినే ఎదిరించిన వారమవుతాము.మన మీదకు మనమే శిక్ష తెచ్చుకుంటామని ముందే జాగ్రత్త చెప్పితూ వ్రాయించిన దేవునిని ధిక్కరించినవారమై ప్రభుత్వాధికారులచే శిక్షింపబడతాము.పైవాక్యంలో దేవుడు మనపై చూపిన అపారప్రేమను



గుర్తిస్తే మనం బ్రతుకుకాలంలో పన్నులు సక్రమంగా చెల్లించమన్నాడు.అప్పులు సక్రమంగా తీర్చమన్నాడు. ప్రియులారా సువార్త చేయమని ప్రభువు చెప్పిన మాటను మనము గౌరవించాలి.అది ఆజ్ఞ కాబట్టి నెరవేర్చాలి.ఆయన సర్వలోకానికి సువార్త చేయమని శిష్యులను పంపుతూ చెప్పిన మాట మరొకసారి గుర్తుచేసుకుందాం!

"పాములవలే వివేకులును పావురముల వలె నిష్కపటులునై యుండుడి. మనుష్యులను గూర్చి జాగ్రత్తపడుడి;(మత్తయి 10 :16,17)

మనము పాములాంటి వివేకము కలిగి పావురమువలె నిష్కపటంగా ఉండమన్న యేసుని గౌరవిస్తే,వివేకము కలిగిన వారమైతే ప్రభుత్వం చేసిన చట్టాన్ని ఎందుకు అగౌరవపరుస్తాం. వివేకులు బాధ్యతగా మసలుకొంటారు. మనసులో ఎటువంటి కపటం లేని వారుగా జీవిస్తూ ప్రభుత్వాన్ని అధికారులను ఎదిరించరు. మనలో కొందరు బాధ్యతా రహితంగా ప్రవర్తించుటను బట్టి అందరికిని చెడ్డ పేరు వస్తుంది.అలా ప్రవర్తించిన వారు ఇకపైనైనా కనీసం బైబిలు అర్ధం చేసుకొని ప్రభువైన యేసుక్రీస్తును ఘనపరుస్తూ సువార్తచేయాలి.పరిశుద్ధ బైబిలు నుండి ఇంకొక వచనం చూద్దాం..

"మనుష్యులు (నియమించు) ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి. రాజు అందరికిని అధిపతియనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు మెప్పు కలుగుటకును రాజువలన పంపబడినవారనియు వారికి లోబడియుండుడి. ఏలయనగా మీరిట్లు యుక్తప్రవర్తన గలవారై అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయుట దేవుని చిత్తము" (1పేతురు 2:13,14,15)

పై మాటను గూర్చి బైబిలును తెలిసినవారికి,విజ్ఞులకు వివరించనవసరంలేదు.అర్ధం చేసుకుంటారని గ్రహిస్తారని నమ్ముతున్నాం.

ప్రియులారా యేసుక్రీస్తు సర్వలోకానికి శాంతికరమై యున్నాడని బైబిలునందు చదివినమనమే అలాంటి అశాంతికి చోటిచ్చే పనులుచేస్తే మనం క్రీస్తువారమెట్లవుతాం. ఆలోచించండి.అలాంటివారు ఇకనైనా మారి ప్రభువుకు మహిమ తెచ్చేవారిగా జీవించండి.లోకంలోగల అందరూ ఆ దేవుని పిల్లలేయని గ్రహించి, అందరికిని మీలో గల క్రీస్తుప్రేమను,సువాసనను వెదజల్లండి. అలా

అందరూ సుఖశాంతులతో బ్రతకాలనేది దేవుని చిత్తం.ఆ చిత్తాన్ని నెరవేర్చి ప్రజాస్వామ్య దేశాలలో ఉన్నతదేశంగా మన దేశాన్ని నిలబెట్టుటలో మనవంతుపాత్ర నిర్వర్తిద్దాం.ఆ విధంగా అనేక ప్రపంచ దేశాలకు మన హిందూదేశానికున్న ఆధ్యాత్మికతను మత సామరస్యాన్ని చాటుదాం! అందరూ కూడిరండి.

మనం టీవిలలో,వార్తాపేపర్లలో అప్పుడప్పుడు మతభేధాలు పాటించక సామరస్యంగా పండుగలు జరుపుట చూస్తున్నాం.అలాంటివి చూచునపుడు హృదయాలలో సంతోషిస్తూ మానసిక ఆనందాన్ని పొందుతుంటారు.దేవుని నమ్మినఆస్తికులు.ఎల్లవేళలా ఇలావుంటే బాగుంటుందనిపిస్తుంది. అలా అనిపించుటకు కారణం మన హృదయాలలో ఉన్న దేవుని ఆత్మ తన పిల్లలైన మనందరం సంతోషంగా గడుపుట చూచి ఆనందించుట వలననే.ఈ విషయం ఆధ్యాత్మిక వాదులు సులువుగా గ్రహింపగలరు.క్రైస్తవులు ఇకపైనైనా ఇతరుల మార్గాలలోకి వెళ్ళక వారికున్న విశ్వాసాన్ని చెరపక క్రీస్తును ప్రకటించుటయే బైబిలు బోధ. ప్రియులారా ఎవరు నమ్మిన



గ్రంధంవారికి గొప్పగా కనబడుతుంది. వారు తమ గ్రంధాన్ని ఎంతో ప్రేమిస్తారు గనుక అది సహజం కూడా.అందువలన వారివి తప్పని మనం మనది తప్పని వారు వాదులాడుటే మతబేధాలు పుట్టించునను మాట వాస్తవం. ఆ గ్రంధాలు వాటి నిర్దేశాలు ఎవరివి వారికి నరనరాన జీర్ణించుకుని ఉంటాయి. వాటిని విమర్శిస్తే వారికి కోపం, ద్వేషం కలుగుట సహజం. అందువలన ఎవరివి వారు మాత్రమే ప్రచారం చేసుకోవాలని భారత రాజ్యాంగచట్టం నిర్దేశిస్తుంది. భారత దేశపౌరులు ఆలోచన లేనివారుకాని, విద్యలేనివారుకానికాదు.ఒక గీతను చిన్నది చేయాలంటే ఆ గీత చెరపనక్కరలేదు.దాని ప్రక్కన ఒక పెద్ద గీతను గీస్తే అదే చిన్న గీత అవుతుందనే విషయం మనకు తెలుసు. ప్రసిద్ధ స్థలాలనే వాటి జోలికిపోకుండా ఎవరి పరిధులలో వారు భోదించుకుంటూ దేశసార్వభౌమత్వాన్ని కాపాడుతూ రాజ్యాంగాన్ని గౌరవించేవారుగా ఉండాలి.ఆ విధమైన మనస్సు క్రైస్తవులమైన మనకు మన సహోదరులైన భారతదేశ ప్రజలకు మనకే కాదు దేవుని పిల్లలైన ప్రపంచప్రజలందరికిని కలగాలని యేసుక్రీస్తు నామంలో దేవుని మనమంతా వేడుకుందాము.ప్రార్ధించండి! మీ అభిప్రాయాలు కూడా వ్రాయండి,వీలును బట్టి ప్రచురిస్తాం. ఎవరికిని కోపం రేపని దేవుని మాటలలో గల సత్యాలను వ్రాసి పంపండి.

నరుని కోపం దేవుని నీతిని నెరవేర్చదు (యాకోబు 1:20)

***గమనిక :క్రైస్తవనాడు ఆధ్యాత్మిక సామాజిక వార్తా పక్షపత్రికలో మీరు వ్రాసినవి ప్రచురించాలంటే అవి "భారతదేశ సార్వభౌమత్వానికి,రాజ్యాంగానికి" భిన్నంగా ఉండరాదు.***



# చాకిరేవు



\- ఎడిటర్

## మహిమ ఎవరికి?


ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన సువార్తలలోను, అపోస్తులుల కార్యములలోను వ్రాయబడిన వచనాలలో అద్భుతాలు చూసిన వారు, స్వస్థతలు పొందినవారు "దేవుని మహిమపరచినట్లు" చూస్తాం. వారు స్వస్థపరచిన క్రీస్తును గాని, అపొస్తులులను మహిమ పరచినట్లు తక్కువగా బైబిల్‌లో చూస్తాం. వారు కంటికి కనబడే వీరిని మహిమపర్చక కనబడని దేవుని మహిమ పరచారు, ఘనపరచారు. దేవునిని స్తుతిస్తూ వెళ్ళారు. వారు చేసినది ఆలోచిస్తే మనకెంతో ఆశ్చర్యం కలగాలి. ఎందుకంటే మనలో ఎవరికైనా ఇంకొకరివల్ల స్వస్థతలేక అద్భుతకార్యం జరిగితే మనం ఎవరిని మహిమపరుస్తాం? ఆలోచించండి! మన కంటికి కనబడి స్వస్థత చేసిన వారినే మహి మ పరుస్తాం అది సహజం కూడా. క్రైస్తవులు అలా ఉండరాదనే దేవుడు సువార్తలలోను, అపోస్తులుల కార్యములలోను తనను మహిమ పరచునట్లు వ్రాయించాడు. దేవుడు వారందరిని ప్రేమించి, ప్రేమతో వారిని స్వస్థపరిచాడు. ఈ రోజులలో ఇంతగా బోధింపబడుతున్ననూ స్వస్థత పొందిన వారు, తమ జీవితంలో అనేక అద్భుత ఘట్టాలు చూసినవారు మహిమ ఎవరికి చెల్లిస్తున్నారు? ప్రభువైన యేసుక్రీస్తుకా? వారికి అద్భుతాలు, స్వస్థతలు జరుగునట్లు దేవుని మాటలు చెప్పిన వారికా? మహిమ దేవునికే చెల్లాలి. బోధకులు మన జీవితాంతం మనతో ఉంటారా? ఉండరు. దేవుడు మనల్ని ప్రేమించి "తనవని వారైన"(సేవకులైన) కాపరుల్ని మనల్ని కాయుటకు నియమిస్తాడు. అది ఆయన ఇచ్చే కృపమాత్రమే. ఆ కాపరులు చెప్పే దేవుని మాటలు వింటూ మన జీవితాలను ప్రభువులో ఎదుగునట్లు మలచుకోవాలి. వారిని గౌరవించాలి కాని వారినే దేవునిగా తలచరాదు. మహిమ ఘనత ప్రభావములు దేవునికే చెందాలి. మన హృదయాలలో నిండి ఉండవలసిన వారు యేసుక్రీస్తే సుమా! వేరెవ్వరికైనా చోటిస్తే మన "పూర్ణ హృదయం" దేవునికి ఇచ్చినట్లు కాదు. మన మెప్పుడు, ఎక్కడ మాట్లాడినా యేసును గూర్చి మాట్లాడవలెను. ఆయననే ఘనంగా ప్రకటించాలి. మనుష్యులను కాదు. అనేకమంది వారు మాట్లాడిన మాటలలో వారిని గూర్చి, వారి కుటుంబాలను గూర్చి, లేక వారి కాపరులను గూర్చి మాత్రమే. అధికంగా మాట్లాడుతారు ఇదెంతవరకూ సమంజసమో ఆలోచించండి. అలాంటివారిలో మీరుంటే దయచేసి ఈ వ్యాసం చదివిన తరువాతైనా మారండి. ప్రభువుకు మాత్రమే మహిమ, ఘనతలు చెల్లించండి. సహోదరులను ప్రేమించండి, మన ఆత్మలను భూమిపై కాయుచు దేవునికి లెక్క అప్పగించవలసిన కాపరులను సన్మానించండి. వ్యక్తుల్ని ఆరాధించకండి గౌరవించండి. దేవుని శక్తిని ఆశ్రయించండి. వ్యక్తుల్ని ఆరాధించకండి. దేవుని శక్తిని ఆశ్రయించండి. వ్యక్తుల్ని ఆరాధిస్తే మంచిగా ఉన్నంతసేపూ బాగానే వుంటారు. విబేధాలొస్తే ఒకరిపై ఒకరు చెడుగా ప్రచారం చేసుకుంటారు. దేవునిఆరాధిస్తేఆయన ఎప్పుడు మనతోనే, మనలోనే ఉంటారు. ఎటువంటి విబేధాలు కలుగవు. దేవునితో విబేధించలేము. ఈ లోకంలో మన జీవితం ముగించిన తరువాత కూడా మనం ఆయనతో ఉండునట్లు మన జీవితాలను కాచి కాపాడే రక్షకుడు దేవుడే సుమా!

ప్రియులారా మీరు దేవుని మహాకృపను, ఆయన మనపై చూపిన అపార ప్రేమను అర్థం చేసుకోవాలనేనా ఉద్దేశం. మనమందరమూ దేవునిని మహిమపరచేవారముగా, సహోదరులను సన్మానించే వారముగా ఎదుగుటకు దేవుడు మనకు కడవరకూ సహాయము దయ చేయునుగాక!




# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



### ప్రత్యేకతలు

☞ బైబిలునందు మీకు గల సందేహాలకు జ్ఞానులచే సమాధానాలు ☞ ఆసక్తిగల యువతకు పత్రిక డిస్ట్రిబ్యూషన్ ఇచ్చి సహకరిస్తాము. సంప్రదించండి. ☞ మీ ప్రాంతాల సామాజిక వార్తలను పంపితే ప్రచురిస్తాము. ☞ మీ వివాహ ప్రకటనలు ఉచితంగా ప్రకటిస్తాము. ☞ మీ ప్రాంతాలలో గల క్రైస్తవుల సమస్యలు తెలియజేయండి. ☞ మీ సంఘాలలో జరిగే కార్యక్రమాలు మా వీలును బట్టి కవరేజి ☞ ప్రభువునందు మీరు పొందిన మేలు చెప్పాలని ఉందా, వ్రాసి పంపండి. ☞ సంఘాలలో జరిగే కార్యక్రమ వివరాలు ఉచితంగా ప్రచురించుట ☞ క్రైస్తవ ఆధ్యాత్మిక సందేశాలు ఉచిత ప్రచురణకు పంపండి.

సంప్రదించండి:
9849134647,
9393121588
0891- 6575527,
0891-6532545

మా కొరకు ప్రార్థించుడి



# బైబిల్ ప్రాముఖ్యత

***ప్ర**పంచ జనాభాలో అనేకులు తమ బ్రతుకు కాలంలో ఒక సారైనా ఈ క్రింది విషయాలపై ఆలోచన కలిగి తెలుసుకొనుటకు ఇష్టపడతారు. మానవులకు అటువంటి సందేహాలు కలిగించేవిగా కనిపించు కొన్ని వాటిని గూర్చి ఆలోచించి తెలుసుకొనుటయే ఈ వ్యాసం ముఖ్యోద్దేశ్యం. వాటికి గల వివరణ పరిశుద్ధ గ్రంథమైన బైబిలు నందు వుండుట క్రైస్తవులు సంతోషించదగ్గ విషయం.*

- మానవ పుట్టుక ఎలా?
- భూమిపైగల అన్ని జంతువులకు ఆయా పేర్లు మొదట ఎవరు పెట్టి వుంటారు?
- భాషలు ఎలా వచ్చాయి? భూమి యందంతట మానవులు విస్తరించుటకు కారణం?
- దేశాలుగా భూమి ఎప్పుడు విభాగింపబడింది?
- ఇంద్రధనుస్సు, దాని ప్రస్తావన, ఏర్పడుటకు కారణం ఏమిటి?
- భూమిపై ఒకసారి జలప్రళయం వచ్చిందనే శాస్త్రవేత్తల మాటలకు ఆధారం బైబిలు నందు వున్నదా?
- వర్షాలు పడుటకు కారణం ఏమిటి?
- చెట్టు ముందా? విత్తనం ముందా?
- పక్షులు, జంతువులు ముందా? వాటి గ్రుడ్లు ముందా?
- మానవులు మరణించుటకు కారణం ఏమిటి?



పై ప్రశ్నలకు బైబిలు నందు వివరణ కలదు. ఆ వివరణ ఏమిటో ఒకసారి పరిశీలించి గ్రహిద్దాం. అన్నిటికినీ వివరణ ఇవ్వగలిగిన దేవుని జ్ఞాన గ్రంథం బైబిలు అని నమ్మునట్లు ప్రకటించుట క్రైస్తవులకెంతో ప్రాముఖ్యమైన బాధ్యతగా గుర్తిద్దాం.

✶ దేవుడు– మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను, ఆకాశ పక్షులను, పశువులను, సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను (ఆది 1:26)

దేవుడు మానవులను చేయాలని సంకల్పాన్ని కలిగి వున్నట్లు పై వచనం చెప్తుంది.

దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను (ఆది 2:7)

నరుడు ఒంటరిగా వుండుట మంచిది కాదని దానికి సాటియైన సహాయము కొరకు తొలి మానవుడైన ఆదాము ప్రక్కటెముకను స్త్రీనిగా చేసి ఆదామునకు భార్యగా ఇచ్చినట్లున్న వాక్యాలు "మరియు దేవుడైన యెహోవా – నరుడు ఒంటరిగానుండుట మంచిది కాదు. వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను" (ఆది 2:18). "తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసుకొనివచ్చెను" (ఆది 2:22).

✶ దేవుడైన యెహోవా ప్రతి భూ జంతువును, ప్రతి ఆకాశపక్షిని నేల నుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతనియొద్దకు వాటిని రప్పించెను. జీవము గల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను" (ఆది 2:19)

✶ "యెహోవా – ఇదిగో జనము ఒక్కటే వారికందరికి భాష ఒక్కటే! వారు ఈ పని ఆరంభించియున్నారు. ఇకమీదట వారు చేయదలచు ఏ పనియైనను చేయకుండ వారికి ఆటంకమేమియు నుండదు" (ఆది 11:6)

"మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండా అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను" (ఆది 11:7)

ఎందుకనగా అక్కడ యెహోవా భూ జనులందరి భాషను తారుమారు చేసెను. అక్కడ నుంచి యెహోవా భూమియందంతట వారిని చెదరగొట్టెను (ఆది 11:9)

✶ జలప్రళయం తరువాత నోవహు సంతానంలో నుంచి జనులు విస్తరించనారంభించిరి. వారిలో ఏబెరు ఇద్దరు కుమారులలో ఒకడు పెలెగు. పెలెగు దినములలో భూమి దేశములుగా విభాగింపబడినట్లున్న "వారిలో ఒకనిపేరు పెలెగు, ఏలయనగా అతని దినములలో భూమి దేశములుగా విభాగించబడెను. (ఆది 10:25)

✶ జలప్రళయం తరువాత దేవుడు మరలా మానవులకు అలా జలప్రళయం ద్వారా నాశనం చేయనని వాగ్దానం చేసి ఆ నిబంధనకు గుర్తుగా ఏర్పరచినదే ఇంద్రధనుస్సు. "నేను మీతో నా నిబంధన స్థిరపరచుదును. సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయపరచబడరు; భూమిని నాశనము చేయుటకు ఇకను జలప్రవాహము కలుగదని పలికెను మరియు దేవుడు– నాకును, మీకును మీతో కూడనున్న సమస్త జీవరాసులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధనకు గురుతు ఇదే. మేఘములో నా ధనస్సును ఉంచితిని, అది నాకును భూమికిని మధ్య నిబంధనకు గురుతుగా నుండును. భూమిపైకి నేను మేఘమును రప్పించునపుడు ఆ ధనస్సు మేఘములో కనబడును. అప్పుడు నాకును మీకును సమస్త జీవరాసులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును. గనుక సమస్త శరీరులను నాశనము చేయుటకు అలాగు ప్రవాహముగా నీళ్లు రావు. ఆ ధనస్సు మేఘములో నుండును. నేను దాని చూచి దేవునికిని భూమి మీదనున్న సమస్త శరీరులలో ప్రాణముగల ప్రతి దానికిని మధ్యనున్న నిత్య నిబంధనను జ్ఞాపకము చేసికొందుననెను. మరియు దేవుడు – నాకును భూమి మీదనున్న సమస్త శరీరులకును మధ్య నేను స్థిరపరచిన నిబంధనకు గురుతు ఇదే అని నోవహుతో చెప్పెను" (ఆది 9:11–17)

✶ "ఎందుకనగా ఇంకను ఏడు దినములకు నేను నలుబది పగళ్లును నలుబది రాత్రులును భూమి మీద వర్షము కురిపించి, నేను చేసిన సమస్త జీవరాసులను భూమి మీద ఉండకుండ తుడిచివేయుదునని నోవహుతో చెప్పెను. తనకు యెహోవా ఆజ్ఞాపించిన ప్రకారము నోవహు యావత్తు చేసెను" (ఆది 7:4)

"ఆ జలప్రవాహము నలుబది దినములు భూమి మీద నుండగా, జలములు విస్తరించి ఓడను తేలచేసినందున అది భూమి మీద నుండి పైకి లేచెను. జలములు భూమి మీద ప్రచండముగా ప్రబలి మిక్కిలి విస్తరించినపుడు ఓడ నీళ్ల మీద నడిచెను. ఆ ప్రచండ జలములు భూమి మీద అత్యధికముగా ప్రబలినందున ఆకాశమంతటి క్రిందనున్న గొప్ప పర్వతములన్నియు మునిగిపోయెను. పదిహేను మూరల యెత్తున నీళ్లు ప్రచండముగా ప్రబలెను గనుక పర్వతములును మునిగిపోయెను. అప్పుడు పక్షులేమి పశువులేమి మృగములేమి భూమి మీద ప్రాకు పురుగులేమి భూమి మీద సంచరించు సమస్త శరీరులేమి సమస్త నరులేమి చచ్చిపోయిరి. పొడి నేలమీదనున్న వాటన్నింటిలోనూ నాసికారంధ్రములలో జీవాత్మ సంబంధమైన ఊపిరిగలవన్నియు చనిపోయెను. నరులతో కూడ పశువులును పురుగులును ఆకాశపక్షులును నేలమీదనున్న జీవరాసులన్నియు తుడిచివేయబడెను. అవి భూమి మీద నుండకుండ తుడిచివేయబడెను. అవి భూమి మీద నుండకుండ తుడిచివేయబడెను. నోవహును అతనితో కూడ ఆ ఓడలో నున్నవియు మాత్రము మిగిలియుండెను. నూట ఏబది దినముల వరకు నీళ్లు భూమి మీద ప్రచండముగా ప్రబలెను" (ఆది 7:17–24)

✶ "అదివరకు పొలమందలి యే పొదయు భూమి మీద నుండలేదు. పొలమందలి యేచెట్టును మొలవలేదు; ఏలయనగా దేవుడైన యెహోవా భూమి మీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరచుటకు నరుడు లేడు; అయితే ఆవిరి భూమి నుండి లేచి నేల అంతటిని తడిపెను" (ఆది 2:5,6)

✶ "దేవుడు గడ్డిని విత్తనములిచ్చు చెట్లను భూమి మీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములు గల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించు గాకని పలుకగా ఆ ప్రకారమాయెను"

✶ "దేవుడు– వాటి వాటి జాతి ప్రకారము జీవము గల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను, పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; ఆ ప్రకారమాయెను"

✶ తొలి మానవుడు దేవుని 'మాట'ను జవదాటుటచే దేవుడు మరణాన్ని ఈ లోకంలో ప్రవేశపెట్టినట్లు బైబిలునందు తెలుస్తుంది. అది ఆయన భవిష్యత్తు ప్రణాళిక కూడా. తన దగ్గర నుంచి భూమిపైకి వెళ్లిన శరీరాన్ని ధరించుకొన్న ఆత్మలు తిరిగి శరీరాన్ని భూమిపై విడిచి పరిశుద్ధమైన ఆత్మగా తన దగ్గరకు రావాలనే దేవుని కోరికే మానవులకు మరణ కారణం. అది మానవులపై ఆయనకున్న అపారమైన ప్రేమకు గుర్తు.

***"నరులారా తిరిగి రండని నీవు సెలవిచ్చుచున్నావు" (కీర్త90:3)***

***"మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరలపోవును" (ప్రసంగి 12:7)***

ప్రియులారా ఇంతవరకు మీరు కొన్ని సంగతులు తెలుసుకున్నారని నమ్ముతున్నాం. ఇటువంటి అనేక సందేహాలకు సమాధానము ఇచ్చు ఒక్క పుస్తకం బైబిలు. దేవుడు ఒక్కడే అయితే ఆయనను తెలుసుకొనుటకు కూడా ఒకే పుస్తకం ఉండాలని సాధారణముగా తలంచవచ్చును.

అలా మానవులకు దేవునిచే బహుకరించబడిన 'ఒక్క పుస్తకం' బైబిలు అని నమ్ముట తప్పుకాదు. అనేక మానవ సందేహాలకు జవాబు దేవుడే ఇవ్వగలడని ఆస్తికులు నమ్ముదురు. అలాంటి ప్రతీ సందేహానికి సమాధానం బైబిలు నందు వుండుట బైబిలు కలిగిన క్రైస్తవులకు సంతోషాన్ని కలిగిస్తుందనుటలో అతిశయోక్తి కాదు. అటువంటి దేవుని జ్ఞాన గ్రంథాన్ని తెలియని వారికందరికీ పరిచయం చేసి వివరించుట దేవుడిచ్చిన ఆధిక్యతగా క్రైస్తవులు తలంచుట తప్పుకాదు సుమా! అది క్రైస్తవుల బాధ్యత కూడా.

# బిషప్ డా॥ రెవ.కె.జాన్‌పీటర్ గారి చేతుల మీదుగా...

# యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'షాలేమ్ మందిర ప్రతిష్ట'








***తేదీ : 15-8-2006***

***మంగళవారం ఉదయం 10 గం॥లకు***

***కశింకోట - షాలేమ్ మందిరం ప్రతిష్టించబడినది***

విశాఖ జిల్లా కశింకోట, ఎన్.హెచ్.-5 రోడ్, అగ్రహారంలో ఆగస్టు 15వ తేదీన బిషప్ డా॥ రెవ.కె.జాన్‌పీటర్ ద్వారా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ట జరిగింది. సుమారు 300 మంది పాస్టర్లు, 700 మంది విశ్వాసులు ఈ మహోత్సవానికి హాజరయ్యారు. సంఘకాపరి రెవ.సి.హెచ్.సొలోమన్‌రాజు మాట్లాడుతూ వారి సంఘం ఎన్నో సంవత్సరాల నుండి మందిరము లేక కొన్ని దినములు ఆయా గృహాలలో, 2 సంవత్సరాలు తాటాకు ఇళ్లలో, మరో మూడు సంవత్సరాలు టెంట్లు వేసుకుని ఎండలో, వర్షంలో, చలిలో ఎన్నో శ్రమలకోర్చి ఆరాధన జరిగించే వారమని గుర్తుచేసుకున్నారు. అటువంటి సమయంలో చీకటిలో వెలుగులా, ఒక వేకువచుక్కలా దైవజనులు డా॥ రెవ. కె.జాన్‌పీటర్ గారు సహవాసం యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ సహవాసం ఎంతో ఆదరణ కలుగజేసిందని, పరిశుద్ధాత్మ దేవుడు తన దానుడైన తన దానుడైన డా॥రెవ.కె.జాన్‌పీటర్ అయ్యగారి ద్వారా ఒక సుందరమైన మందిరం కట్టించి, దానిని ప్రతిష్టించి, సంఘకాపరి రెవ.సి.హెచ్. సొలోమాన్‌రాజు మరియు వారి సంఘానికి బహుమానంగా బహుకరించిరి. ఆ దినమున దైవజనులు మంచి వర్తమానము ఇచ్చి సంఘమును, సంఘకాపరులను బలపరిచిరి. 1పేతురు 2:1-6లలో ఆత్మసంబంధమైన మందిరంగా కట్టబడాలని, ప్రభువు దయాళుడని రుచి చూచి - సమస్తమైన దుష్టత్వమును, సమస్తమైన కపటమును, వేషధారణ, అసూయను, సమస్త దూషణమాటలు మాని క్రొత్తగా జన్మించిన శిశువులను పోలియుండునని సియోనులో మూలరాతిని వేసిన క్రీస్తు అను బండపై మన జీవితాలు కట్టబడి, క్రీస్తువలె ఉండుటకు ప్రయాసపడుమని హెచ్చరించుచూ సమాధాన సందేశం ఆత్మావేశంతో అందించిరి. సంఘకాపరి రెవ.సి. హెచ్.సొలోమాన్ రాజు సాక్ష్యము చెప్పుచూ - "కన్నీళ్లతో విత్తువారు సంతోషమైన పంటకో యును" అని చెప్పుచూ కన్నీళ్లతో సాక్ష్యము చెప్పి దైవజనులు డా॥రెవ.కె.జాన్‌పీటర్ గారు చేసిన సహాయానికి యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ద్వారా అనుగ్రహించబడిన ఆర్థిక సహాయమునకు కృతజ్ఞతలు తెలియజేసి దేవునికి స్తోత్రములు చెల్లించిరి.

## యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో 'గెట్ టుగెదర్ మీటింగ్'

**క్రీస్తు రక్షణ సువార్త కూటములు :**

2006 డిసెంబర్ 5,6,7 తేదీల్లో ఎన్టీఆర్ స్టేడియం, అనకాపల్లిలో జరుగు మహాసభలకై- షాలేమ్ మందిర్, కశింకోటలో సుమారు 500 మంది సంఘకాపరుల కుటుంబాలతో సహవాసం జరిగినది.

బిషప్ - డా॥ రెవ.కె.జాన్‌పీటర్ ముఖ్య అతిథులుగా, ప్రసంగీకులుగా హాజరై దేవుని మహిమపరిచిరి. ఎఫెసీ 4:11-16లో "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు, క్రీస్తుశరీరము క్షేమాభివృద్ధి చెందుటకును - "పరిచర్య ధర్మము" కలిగి ప్రేమకలిగి సత్యము చెప్పుచూ క్రీస్తువలె ఉండవలెనని పాస్టర్సను హెచ్చరించుచూ, సువార్త ధర్మమును జరిగించవలెనని బోధించిరి.

యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, ఎన్.ఎ.డి., యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్, అనకాపల్లి; మండల పాస్టర్స్ ఫెలోషిప్, యలమంచిలి; పాస్టర్స్ ఫెలోషిప్, పరవాడ & అచ్యుతాపురం; విశాఖ పాస్టర్స్ ఫెలోషిప్, వైజాగ్ నుండి 500 మందికి పైగా సేవకులు ఈ కూటములకు హాజరైరి.


రెవ.రవికుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. రెవ.స్టీవెన్ అభినందనలు తెలిపారు. యు.పి.ఎఫ్. కార్యవర్గం కార్యక్రమాన్ని ముగిస్తూ ఆశీర్వాద ప్రార్థనలతో ప్రభువుకు మహిమగా, ఘనంగా జరిపారు.



**ఏమి తిందుమో, త్రాగుదుమో అని ప్రాణమును గూర్చి, ఏమి ధరించుకొందుమో అని దేహమును గూర్చి యైనను చింతింపకుడి**



# దేవుని పిలుపు - ఏర్పాటు



**యే**సుక్రీస్తునందు ప్రియ సహోదరులైన 'క్రైస్తవనాడు' పాఠకులకు వందనములు. మరలా మనం కలుసుకొను అవకాశం ఇచ్చిన దేవునికి, మన రక్షకుడైన క్రీస్తునామమున స్తోత్రములు.

మన ప్రభువైన క్రీస్తు "కాగా పిలువబడిన వారు అనేకులు, ఏర్పరచబడినవారు కొందరే అని చెప్పెను" (మత్తయి 22:14) రక్షణ కొరకు పిలుపు ఉంది. ఆయన సేవకొరకు ఏర్పాటు. పిలుపు అనేది అందరికి ఉన్ననూ అందరూ ఏర్పాటులో ప్రవేశించరు. కారణం మనలనుపిలిచిన పిలుపులో నమ్మకముగా ఉంటే మన కొరకు ఏర్పరచబడిన ఏర్పాటులో ప్రవేశించ గలము. "ఎట్లనగా తన ప్రియుని యందు తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకు కీర్తి కలుగునట్లు, తన చిత్త ప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తు ద్వారా తనకు కుమారులుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని, మనము తన యెదుట పరిశుద్ధులమును నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడకమునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను'' (ఎఫెసీ 1:6) తండ్రియైన దేవుడు జగత్తు పునాదికి ముందే క్రీస్తులో మనము రక్షణ పొంది, ఏర్పాటుతో ఉండాలని నిర్ణయించుకొనెను. ఆయన పిలుపును అందుకొనిన అనేకులు ఏర్పాటులో ప్రవేశించలేకపోవుచున్నారు. అందుకు బైబిలునందు బిలాము, సౌలు, సొలోమాను, ఇస్కరియోతు యూదా వంటి కొందరి జీవితాలే సాక్ష్యం. వీరంతా తమ యొక్క ఏర్పాటులో ప్రవేశించలేదని చెప్పవచ్చు. కారణం పిలుపునకు ఏర్పాటుకు మధ్య కొంత వ్యవధి ఉంటుంది. మోషే- యెహోషువా, ఏలియా- ఎలీషా వంటి వారు తమ ఏర్పాటులో ప్రవేశించినట్లు గమనించగలం. పిలుపులో మన యొక్క నమ్మకత్వాన్ని బట్టి దేవుడు మనలను మనకొరకు సిద్ధపరచబడిన (పనిలోకి) ఏర్పాటులో ప్రవేశింపజేయును.

సమ్సోనును దేవుడు ఫిలిష్తీయుల చేతిలో నుండి ఇశ్రాయేలీయులను విడిపించుటకు ఒక సాధనముగా ఏర్పరచుకొనెను (న్యాయా 13:2-5). కానీ అతడు మధ్యలోనే ఆగిపోయెను. మత్తయి 25:21 నందు కొంచెములో నమ్మకముగా ఉంటే అనేక వాటిమీద నియమించును అని వ్రాయబడినది. మనకు అప్పగించిన కొంచెము పని నమ్మకముగా (పరిశుద్ధతను) కాపాడుకొంటూ 1థెస్స 4:7 పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గానీ అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదని తెలుసుకొని జీవిస్తే మనలను అధికమైన వాటి మీద అధికారిగా (ఏర్పాటులో) ఉంచును.

నేటి దినాలలో అనేకులు దేవుడు నన్ను పిలిస్తేనే నేను దేవుని సేవ చేస్తానంటారు. ప్రతివారికి పిలుపు వుందని బైబిలునందు అనేక వచనాలు కలవు. రోమా 1:1-7, 1 కొరింథీ 1:1-2, 2 తిమోతి 1:10, 2 థెస్స 2:14 వచనాలు చూడండి. ప్రకటన 3:21 ఆయన తట్టుచున్నాడు. లోబడితే క్రీస్తు+మనము కలిసి పనిచేస్తాము. అసలు దేవుని పని పరిశుద్ధంగా జీవించి ఇష్టపడిచేస్తే దేవుడు వద్దని అంటాడా? ఇంతవరకు చరిత్రలో ఎవరినైనా అలా అన్నట్లు ఉందా? అలా దేవుడెప్పటికినీ అనరు. కోత విస్తారము పనివారు కొందరే అని ఆయనే అన్నారు.

దేవునిసేవ+దేవునిశక్తి+ మానవుడు కలసిచేస్తేనే సంపూర్ణం. 1పేతురు 3:9, మేము దేవుని జతపనివారము. అని పౌలు భక్తుడే తెలియజేసెను. ఉదాహరణకు మోషే+దేవునిశక్తి

హెబ్రీ 1:1-3 "పూర్వకాలమందు నానా సమయములలోను నానా విధములు గాను ప్రవక్తల ద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు..." ఈ దినముల అంతమందు కుమారుని (వాక్యము) ద్వారా మనతో మాట్లాడుచున్నాడు. పిలుపు అనేది వాక్యము, దర్శనము, కల, సువార్త, ఏ విధముగానైనా రావచుచ. పై విధముగా నీకు ఏ విధముగా అనుభవము లేకపోయినా నీకు నీవు రక్షణ పొంది ఆయన పనిచేయవచ్చు. కారణము అందరికీ పిలుపు ఉంది. 1 పేతురు 2:9 పిలుపు, ఏర్పాటు, రాజరికము, యాజకత్వము, పరిశుద్ధ దేవుని ప్రజలుగా ఆయనే వాగ్దానమిచ్చియున్నారు.

దేవుని పనికొరకు సోమరిగా వున్న వారిని ఎన్నుకోడు. ఏ పనిచేయకుండా గోళ్లు గిల్లుకునే వారిని, జల్సారాయళ్లను ఆయన భూమిపై అన్ని పనులకంటే విలువైన తన పవిత్రమైన పనికి పిలువరు. శ్రద్ధ గల వారిని సిద్ధపరచుకొని తన పనికొరకు పిలిచి కొంతకాలము పరిశీలించి తన ఏర్పాటులో ప్రవేశింపజేయును. బైబిల్‌లో కొందరిని ఆయన పిలిచే ముందు వారి స్థితి ఎలా ఉందో చూడండి.

***1) ఆదికాండము 9:20 - "భక్తుడైన నోవహు వ్యవసాయకుడు"***

***2) నిర్గమకాండము 3:1 - "భక్తుడైన మోషే మందను కాస్తూ ఉండేవాడు"***

***3) 1 సమూయేలు 16:11 - "భక్తుడైన దావీదు గొర్రెల కాపరిగా వున్నప్పుడు..."***

***4) 1 రాజులు 19:19-21 "ఎలీషా వ్యవసాయము చేయుచుండగా పొలము దున్నుచుండగా, పౌలు డేరాలు కుట్టుపని, దేవుని పట్ల అత్యంత గౌరవ భావము కలిగియుండగా పేతురు, యోహాను చేపలు పట్టేవాడిగా ఉన్నప్పుడు...."***

అదే పరిస్థితులలో మన ఈ 'క్రైస్తవనాడు' పత్రికా ఎడిటర్, మన సహోదరులు కనకరాజు (జోసఫ్) గారిని పిలిచెను. జె.సి.ఆర్ట్స్ పెయింటింగ్స్‌లో చేస్తుంగా పిలిచి, అందులో నమ్మకముగా తన లేమిలో కూడా దేవుని పనిపట్ల భారము తనకు దేవుడు ఇచ్చిన జ్ఞానము మేరకు తనవంతుగా పత్రికా రచనలు చేసి, సొంత కష్టార్జితముతో ముద్రించి, మనకు సమర్పణ అనేది. ఆయన పనిచేయాలనే సంకల్పము ఉంటే మనలను మన తగిన రీతిలో, మన సామర్థ్యానికి, తగిన పనిని అప్పగించి వాడుకొనును (అపొ 4:13) "విద్యలేని పామరులే గానీ వారి కార్యాలు అనేకులను ఆశ్చర్యపరిచెను" అలాగే మనల్ని కూడా సేవకునిగా, సేవకునికి సహకారిగా లేక సువార్తికునిగా మొదలగు పనులలో దేనికైనా నిదానంగా సిద్ధపరచును. మనము ఆయనను నమ్ముకొని అలాగే ఉండుట ఆయనకు ఇష్టం ఉండదు.

ఉదాహరణకు : ఒక విద్యార్థి ఎప్పటికినీ విద్యార్థిగానే ఉంటే ప్రయోజనం ఏమిటి? తన భావిజీవితంలో ఏదో ఒక గమ్యాన్ని చేరుకొనుటకు ప్రయత్నించాలి. అప్పుడే ఆ విద్యకు సార్థకత చేకూరుతుంది.

అలాగే క్రీస్తులో మనం దినదినం ఎదుగుచూ అనేకులను ఎదిగించుటకు సిద్ధపడాలి. నాకు పిలుపురాలేదు అని ఊరకే కూర్చుంటే ప్రయోజనం ఉండదు. బైబిలునందు కొందరి జీవితాలను గూర్చి పుట్టక ముందే పిలుపు ఉన్నట్లు కొన్ని వచనాలు చూడండి. వారికి దేవుడు అప్పగించిన పనిని తెలుసుకుందాము.

***యిర్మియా 1:5 (యిర్మియా ప్రవక్త)***

***లూకా 1:13-17 (యోహాను) ప్రభువుకు మార్గం సరాళం చేయుటకు ముందుగా పంపబడినవాడు)***

***(సమ్సోను) ఇశ్రాయేలీయులకు న్యాయాధిపతి.***

***1 సమూయేలు 7:11-13 (సొలోమాను) దేవుని మందిరము నిర్మించుటకు.***

ఆ విధంగా అందరినీ పిలిచి తన పనికోసం వారి సామర్థ్యం ప్రకారం వాడుకుంటున్న దేవుని ఘనపరచాలి. ఆయన అప్పగించిన పని ఈ భూమిపై జీవించి ఉండగానే సంపూర్తి చేసి మనవంతు బాధ్యత నెరవేర్చి ముగించాలి.

మనకు చావు పిలుపు రాకముందే మనకు పిలుపు ఉందని తెలుసుకొనుట మనకు ఎంతో మేలు. ప్రభువు చిత్తమైతే రాబోయే 'క్రైస్తవనాడు'లలో కలుసుకుందాము.

- జె.స్టీవెన్

**క్రైస్తవనాడు**
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

*పత్రిక సర్క్యులేషన్ చేసి, దేవుని సేవలో పాలిభాగస్తులవుటకు ఆసక్తి గలవారు, అధిక సంఖ్యలో పత్రికలు కావాల్సిన వారు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు*

17-108, సంజయ్‌గాంధీ కాలనీ, దుర్గాలయం
వెనుక, హనుమంతువాక జంక్షన్,
విశాఖపట్నం - 530 040,
**ఫోన్ : 0891 - 6575527,**
**సెల్ : 98491 - 34647**

**ఆయన మిమ్మును గూర్చి చింతించుచున్నాడు గనుక మీ చింత యావత్తు ఆయన మీద వేయుడి**

Printed & Published and Edited, Owned by Y.Kanaka Raju, 17-108, Sanjay Gandhi Colony, Hanumanthavaka Junction, Behind Durga Temple, Visakhapatnam-40, Andhrapradesh, Ph : 9849134647, Printed at Vinay Off-set Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam-16